# పేద బ్రతుకులు

బి. వి. డి. ప్రసాదరావు

నిశ్శబ్దం - నిశీధి -
గతుకులు - ఎండి టాకులు -
వంకర టింకర దారిలో -
బరువుగా - నిర్జీవముగా -
అడుగులో అడుగు - చూపులో చూపు -
తొప్పుకొంటూ - తప్పుకొంటూ -
ముందుకు వెళ్ళిపోతున్నాడు.

ఎంత దూరం?
చాలా దూరం!
నడిచాడు - నడుస్తున్నాడు -
ఊరికి చివరనున్న తన కొంపకు.
తరుగుతుంది దారి -
తిరుగుతున్నది వొళ్ళు.

కోటయ్యకు తెలుసు - అప్పటికే చాలా పొద్దు పోయిందని -

ప్రతిరోజూ పట్టణములో మున్సిపాల్టీ రోడ్లపై నడిచే కోటయ్యకు - ఈ దారిలో వెళ్ళడం అంతగా కష్టమనిపించుట లేదు.

ఎవరి కోసం ఎదురు చూస్తున్నాయి పిల్లలు.

పక్షులు గూటికి చేరుకొంటున్నాయి -
పిల్లల కడుపులు నింపుతున్నాయి.

నడుస్తున్న కోటయ్య ఎందుకో ఒక్కసారి ఆగిపోయాడు.

ప్రాణం సొమ్మసిల్లింది.
ఎడమకాలు పాదము లోంచి రక్తం -
చిక్కని ఎర్రని రక్తం -
ఏకధాటిగా కారుతోంది.

చేతి కర్రను ప్రక్కనే పడేసి-భుజాన వ్రేలాడుతున్న అన్నం డబ్బాను, నెమ్మదిగా క్రిందకు దించాడు: ఆ నేలనే చతికిల బడ్డాడు.

తన భుజంపై నున్న చింకి గుడ్డతో రక్తాన్ని తుడుచుకున్నాడు.

రక్త ప్రవాహం ఎక్కువైంది -
బాధ భరించ లేనంతగా ఆవరించుకుంది-
చిరాకుతో తనను తానే తిట్టుకున్నాడు -
బిగువుగా గాయాన్ని గుడ్డతో కట్టేడు.
చాలా రోజుల క్రితం -

ఆ పాదానికి ఏదో మేకు గుచ్చుకొని, పెద్ద పుండైంది.

ఎలాగో కాలీడ్చుకొంటూ ఇన్నాళ్లు తిరిగాడు.

ఒక రోజు ధర్మాసుపత్రికి వెళితే ఏదో మందు పొట్లాన్ని తనపైకి విసిరారు; కాని- ఎవరూ ఆ గాయాన్ని చూడలేదు

'డాక్టరుగారు నీ లాంటి వారి కేసులు చూడరు కావాలంటే చీటీ వ్రాస్తాను వెళ్ళి మందులు కొనుక్కో - ఇక్కడేమి ఫ్రీగా ఇవ్వరు లే' అన్న సమాధానం కోటయ్య ఆలకించక పోలేదు.

పాపం- ఎంత విధి వంచితుడు కాదు. అతను విధి వంచితుడు కాడు ఇంతకీ కారణం అతని దరిద్రమే- ఈ పేదరికమే!

డబ్బు చూపిస్తే చాలు. బీరువాలలో స్టోర్ అయిన మందులను బయటకు తీస్తారు ఈ

ధర్మాసుపత్రి ఉద్యోగులు.

పేరుకు ధర్మాసుపత్రి - కాని - ఇలాంటి వారికి అది అధర్మాసుపత్రి.

ఇలాంటి బాధలకు అలవాటుపడ్డ కోటయ్యకు ఈ రోజు ఎందుకో వేధించుకు తింటున్నదీ బాధ అతనిని.

బాధను భరించలేక పోతున్నాడు. తన మనసుకు కష్టమనిపించుతున్నది - నరాలు తోడేస్తున్నాయి - వెర్రిగా జుత్తు పీక్కున్నాడు -

'ఆవేశం - ఆవేదన' సమపాళ్లుగా ఆవరించుకున్నాయి అతనిలో; ఇంకా అతనిని బలహీనుడుగా మార్చాయి.

పిచ్చిగా అరుస్తున్నాడు. అతని అరుపులలో ఏడుపు జీరలేకపోలేదు.

కాని -

ఆ అరుపులు ఆ ప్రదేశాన్ని ఆవరించలేకపోయాయి — కారణం—ప్రకృతి బీభత్సం విసురుగా ఈదురుగాలులు, ఆకాశం మేఘములతో కల్తీ అయింది.

చిన్న — చిన్న చినుకులు —

పెద్దవిగా—అలా అలా— మారిపోయాయి.

వాతావరణం ప్రశాంతిగా; చల్లగా ఉంది.

ఈ చల్లదనం — కోటయ్య గుండెలలో అగ్ని జ్వాలలకు ఉపశాంతి కలిగించలేకపోయింది.

అతని ఎడమకాలు ముక్కు, ముక్కలుగా నమ్మకంతో కొడుతున్నట్లుంది. తన కళ్లు తిరుగుతున్నాయి. కోటయ్య నోటిలోంచి; చెవులోంచి వేడిగాలులు -

చేతి కర్రవందుకొని: లేపబోయాడు. అంతలోనే - పిడుగు పడినట్లైంది అతనిపై - వెలకొరిగాడు చేతికర్ర వెళ్ళి అన్నం డబ్బాను ప్రక్కకు నెట్టేసింది -

బురద - అన్నం - డబ్బా - నీళ్లు - అంతా బురదే - బురద దేవత కడుపులో అన్నీ లీనమైనాయి.

కోటయ్య శరీరముపై తెలివిలేదు. అతని ఎడమ పాదం మాత్రం నిద్ర మేల్కొనుంది రక్తం చిమ్ముతూనే ఉంది -

* * *

పగలంతా పట్టణములో: ఎండలో అటూ, ఇటూ తిరుగుతూ - తట్టుతూ -

తలుపులు తీయకనే - కసిరే నడమంత్రపు సిరి కుటుంబికులు -

ఎన్నో - ఎన్నో వీధులు - సందులు

పగ పట్టిన కోడెనాగులా బుసలు కొడుతున్నది ఆకలి .... భయంకరముగా ఘోషించుతూ పొంగుతున్న సముద్రము వలె ఉరకలు వేస్తుంది ఆకలి....

అతని ఆకలికి అంతులేదు-

వడినెత్తిన ఉన్నాడు ఎర్రగా తనూ కాలుతూ, ఇతరులను కాల్చుతూ భాస్కరుడు.

పొట్ట కోసం - బరువెక్కిన; యెండిపోయిన - మనసుతో - చేతి కర్రను గట్టిగా నేలకు అను ముతూ ప్రతి గుమ్మము ముందు నిల్చుంటూ, వెళ్తున్నాడు - కోటయ్య.

కొంత సేపటికి-

చెట్టు నీడలో నీరసముగా చతికిల పడ్డాడు. భుజాన వ్రేలాడుతున్న అన్నం డబ్బాలోకి చూచాడు -.ఇంకా కొరత; డబ్బా ఇంకా నిండలేదు, డబ్బాలో చేయి పెట్టేడు తినాలనే ఆశతో - అంతలో క్షీణించిన ఆత్మ అతని చేయిని వెనుకకు లాగేసింది.

తన కోసం -

తన రాకకోసం -

ఎదురు చూస్తుంటారు తన వాళ్లు,

తన కడుపునే నింపుకుంటే - తన వారు ఆకలితో అలమటించి పోతారు.

గోల - పెడబొబ్బలు -

ఆలకించలేక తిలకించలేక -

వాళ్ళకు దూరముగా; శాశ్వతముగా వెళ్ళి పోవాలనుకొన్నాడు కోటయ్య చాలాసార్లు అలాగే జరిగితే - తన వాళ్ళగతి ఏమికావాలి

బెదిరాడు - అదిరాడు -

ఆలి దయ ఒక్కసారి అతనిలోకి పెన

వేసుకొన్నాయి.

కడుపునిండా నీరు త్రాగి; ఆకలి జ్వాలలను ఆర్పుకోవాలన్న ఆశతో ప్రక్కనున్న నూతి గట్టుఎక్కి-పడివున్న బాల్చితో నీళ్ళు తోడబోతున్న కోటయ్యవీపుపై బలముగా ఏవో తగిలింది-అతని చేతులోని బాల్చి లాగుకొని ప్రక్కకు నెట్టేసింది ఒక ప్రాణి.

బోర్లక్రింద పడ్డాడతను-తనను ఢీ కొనే వెళ్ళిపోయింది బాల్చి.

"ఏమిరా-ఎవరూలేరని ఈ బాల్చి దొంగిలించాలనుకున్నావా? మీ ముష్టి బ్రతుకు బుద్ధి చూపించుకొన్నావురా ?-" విరుచుకు పడినట్లు ఖంగ్ మందొక నడి వయసులో ఉన్న ఒక ఇంటి ఇల్లాలి కంఠం

వాల్చి దెబ్బకు కళ్లు పచ్చబడ్డాయి కోటయ్యకు. కాని - ఏడవ లేదు-ఏడవడానికి అతని కళ్ళల్లో నీళ్లులేవు. ఏనాడో ఈ ఆకలి బాధను భరించలేక ఆ ఆకలి జ్వాలలను చల్లార్చుకొనేందులకు ఆ కన్నీటిని కాస్తా దిగ మ్రింగేసాడు.

'లేదమ్మా - నోరు ఆర్చుకిపోతుంటే బుక్కెడు నీరు తాగాలని-' కూడ బలుక్కొంటూ అంటున్న కోటయ్యకు అడ్డుపడి -

'ముష్టివెధవ!? నీలాంటివారు ఈ నూతి ఛాయలకు రాకూడదురా - మీలాంటి వాళ్ళ కోసం ఆ ఊరు చివరనున్న చెరువుంది. వెళ్లు-వెళ్లు' కసురుతూ అరిచిందామె.

'అమ్మ-ఆకలేత్తుంది-కడుపులో పేగులు చుట్టుకుంటున్నాయి-నోరు పిడస కడుతున్నది బుక్కెడు నీరు పొయ్యమ్మా-' దీనముగా అన్నాడు కోటయ్య.

"పోరా-పో-అడుక్కునే వెధవ పో-పో-"

కోటయ్యపై ఈ లోకులు జాలి చూపరు ఈ బ్రతుకే అతనికి దుర్భరం.

తనపై ఇతరులకు జాలి లేదు....

పాపం -

కోటయ్య ఆకలితో నడిచిపోతున్నాడు

# వైద్య సలహాలు

ప్ర: టి. ఆనందకుమార్, ఒంగోలు.

నా వయస్సు 17 సం॥లు. నా పన్నుకు. పన్నుకు ఎడమ సందు వుంది. అవి ఒకే వరుసలో కాకుండా కొంచెం అటు ఇటు తిరిగి ఉంటాయి.

జ: పండ్ల మధ్యగల సందులకు ఏమి చేయుటకు వీల్లేదు. పండ్లు ముందుకు పొడుచుకొని వస్తే, ఎత్తుగా ఉంటే. 'క్లిప్' వేసి కొద్దిగా ఎత్తును తగ్గింప వచ్చును.

అందుకని గుంటూరులో దంత వైద్యనిపుణులు. పెద్ద ఆస్పత్రిలో ఉంటారు. వారితో సంప్రదించండి

ప్ర: ఆర్. రాధారాణి, విజయవాడ.

నేను 4'8" ఎత్తుంటాను వయస్సు 19 సం॥లు. పొట్టిగా వుంటానని పెళ్లి కొడుకులు నచ్చుటలేదు. ఎత్తు పెరుగుటకు ...

జ: ఈ వయస్సులో ఎత్తు పెరుగుటకు అవకాశం లేదు. మందులేమి పనిచేయవు. ఆడవాళ్లలో 4'8" అంత పొట్టికాదు. తగిన వరుడు వెదుక్కొంటూ, వస్తాడు. వేచి యుండండి.

ప్ర: నాచేతి మణికట్టు ఎముక లావుగా. గుండ్రంగా బయటకు కనిపిస్తుంది. ఆ ఎముక కనబడకుండా చేతిలో సమానంగా ఉండాలంటే ఏమి చేయాలి.

జ: మీరు చెప్పేది సరిగ్గా అర్థం కావటం లేదు. ఏమైనా గుంటూరు పెద్ద ఆస్పత్రిలో. ఎముకలకు వైద్య నిపుణుడున్నాడు అతనికి చూపండి.

-డా॥ జొన్నలగడ్డ వీరాస్వామి

తన గూడెంకు-

* * *

వర్షం వెలిసింది-

ఆ అడవి లాంటి ఆ నిర్జీవ ప్రదేశములో చిన్న వెలుగు - లాంతరు వెలుగు - ఆ వెలుగులో ఒక ఆకారం ముందుకు తడుముకుంటూ వస్తున్నది- చూపులు ఆతృతగా ఎవరి కోసమో చుట్టూ గాలించుతున్నాయి

ఆ ఆకారాన్ని అనుసరించుకున్నది మరొక చిన్నజీవి.

"హీ" - మంటూ చింతగిరుల అరుపులు -

వర్షములో తడిసిపోయి గూటిలో ఉండలేక 'కీరు - కీరు -' మంటూ పక్షి పిల్లల అరుపులు -

ఆ ప్రదేశమంతా బీభత్సముగా ఉంది.

పడి ఉన్న కోటయ్యను గుర్తుపట్టేయి ఆ ఆకారాలు

లాంతరును ప్రక్కనే ఉంచి - పడి ఉన్న భర్తను ఒళ్ళోకి తిసుకొంది సూరమ్మ. ఆపుకొందామన్న ఆగడం లేదు దుఃఖం ఆమెకు.

తన తండ్రి పరిస్థితికి భోరుమన్నాడు మూడేళ్ళ రాజయ్య.

సూరమ్మకు చెప్పలేని దుఃఖం ముంచుకొచ్చింది. గట్లు తెంచుకొన్న ఏరులా ప్రవహించిందామె కన్నీరు.

కోటయ్య ఎడమ పాదంలోంచి కారుతున్న రక్తాన్ని చూచి ఇద్దరూ బెదిరారు - అదిరారు; భోరుమన్నారు - బెంబోయారు.

కొడుకు ఏడ్పు చూడలేక - ఆవేదనతో దగ్గరకు తీసుకొంది రాజయ్యను సూరమ్మ.

ఆ నిర్జీవ ప్రదేశములో చారీచాలని చమురు దీపాలలా వెలుగుతున్నాయి ఆ మూడు జీవులు.

ఏదో గొణుగుతున్నాడు రాజయ్య -

బేలగా చూస్తున్న కొడుకు వంక జాలిగా చూస్తూండి పోయింది సూరమ్మ -

దుఃఖం ఆపుకోలేక పోయింది -

'ఆకలి - ఆకలి -' ఇంకా వినపడుతుందా లేత కంఠ ధ్వని -

'భగవంతుడా -' అంటూ భోరున ఏడ్చిందామె.

ఏదో చప్పుడు కాగా తిరిగి చూసిందామె.

రాజయ్య బురదలో కూరుకుపోయిన అన్నం డబ్బాను తీయడానికి కష్టపడుతున్నాడు. ఆ డబ్బా అతనికి బాగాగుర్తు. దానిలోనే ప్రతిరోజు తన తండ్రి తెచ్చిన అన్నం తినేవాడు. అది వాడిపాలిటి అక్షయ పాత్ర అనుకునేవాడు.

సూరమ్మ తన ఒడిలోంచి ప్రక్కకు పత్తిగిలించింది, తన భర్తను - లేచి గబగబ వెళ్ళింది తన కొడుకు దగ్గరకు -

'అమ్మ - ఆకలేత్తుందే -' అన్న తన కొడుకు మాటలు విని - భోరున ఏడుస్తూ - రాజయ్య గుండెలకేసి గట్టిగా అత్తుకొంది.

కాని -

లాభంలేకపోయింది - వాడి పోరు భరించలేకపోయింది-సమాధానం చెప్పలేక - సముదాయించలేకపోయింది చిరాకు-పరాకు; కోపం-తాపం; ఆవేశం-ఆవేదన; ఆమెలో జతలుగా ఆవరించుకొన్నాయి భరించలేక పోయింది వాడి గోలను. గట్టి పాశ్చలోనే రాజయ్య వీపిపై చరిచింది -

భోరుమన్నాడు రాజయ్య -

సూరమ్మ చూడలేకపోయింది -

రాజయ్య ఆపుకోలేకపోయాడు -

గట్టిగా కౌగలించుకొని- కొడుకునుచూస్తూ గలగలమని ఏడ్చేసింది సూరమ్మ ఏమిచేయలేక.

తన కన్నీరునే గడ గడమని గుటకలు వేస్తూ కొంతసేపటికి నిద్రాదేవత ఒడిలోకి వదిగిపోయాడు రాజయ్య ఆకలితో -

* * *

హాస్పటల్ -

ఆరోజు చాలా రద్దీగావుంది కారణమంటూ లేకపోలేదు. ఒక ప్రాణం గాలిలో కలసిపోయింది. ఒక వ్యక్తి చనిపోయాడు.

ఇటువంటి ప్రాణులను లోక బహిష్కరణ చేయడం బాగా తెలుసు భగవంతుడుకి. కాని ఎందుకో ఇటువంటి వారిని సృష్టించాడో–మనకి కాదు; తనకుకూడా తెలియదేమో!

ఆ ఆవరణములో – ఏడుపులు – పెడబొబ్బలు లేకపోలేదు. 'అయ్యో!' అనే ఆర్తనాథములు లేకపోలేదు –

'భగవంతుడెంత పక్షపాతి– మణిపూసలాంటి మనిషిని పొట్టలో పెట్టుకున్నాడు.'

'పాపం– ఆ డాక్టరు బాబు ఏమి చేయగలడు ఎన్నో మందులు కొనిపించాడు కూడా– మృత్యువు విరుపుకు పడితే ఎవరేమి చేయగలరు–'

మృత్యు దేవత వరించిన ఆ వ్యక్తి బంధువుల గోలలు కూడా లేక పోలేదు–

'పీడ విరుగుడైంది – ఉన్నన్నాళ్లు మా రక్తం పీల్చుకు త్రాగేడు.'

"ఊఁ వెదవ బ్రతుకు, పీడిదీ ఒక బ్రతుకే– బ్రతికున్నన్నాళ్ళు మా నెత్తిపై శనిలా ఉండేవాడు– మా శని ఇప్పటికి విరగడైంది–"

ఓదార్పులతో – పెడబొబ్బలతో నిండిపోయిందా ఆవరణ అంతా

మనసు – మమత; మమకారం – అనురాగం – అంటే తెలియనొక వ్యక్తి –

దయ వెనుక పొంచి చూస్తున్న స్వార్థపరుడు.

జాలి దాచుకొన్న లక్షాధికారి.

పేదల పాలిటి యముడు –

ఆ ఊరి పెద్ద ఒక పేరుమోసిన ధనికుడు ఈ లోకాన్ని విడిచి గాలిలో కలిసిపోయాడు.

ఆ రోజు –

ఆ ధర్మాస్పత్రిలో –

ఒక ప్రాణి పోయింది –

మరో ప్రాణి బీభత్సముగా కొట్టుకులాడిపోతున్నది.

ఆ జీవి దగ్గర రోధించుతున్నాయి మూగజీవులు –

ఆ దారిన కూడా విడిగా వెళ్ళిపోతున్న ఒక కాంపౌండర్ని ఉద్దేశించి –

'బాబు బాబుగారు – రాతిరినుంచి తెలివి లేదయ్యా – కాలుకేదో గాయి పడింది – కాస్త చూడండయ్యా – ఈళ్లకు వీడే పెద్ద దిక్కు' అన్నాడు భీమయ్యా.

భీమయ్యా – కోటయ్యా పేటవాడే.

"మాకు మరేపని లేదనుకుంటున్నారా – మీ నొద సోది ఆలకించడానికి. మీ దరిద్రం అంత తొందరగా వాడిని చంపదులే. అటు లక్షాధికారి గిరీశంగారు మరణించారు. ఆయన్ని సాగనంపందే డాక్టరుగారు పేషంట్లను చూడరు – ఆఁ అంతవరకు ఓపికగా కూర్చోండి – లేదంటే తీసుకుపోయి తరువాత తీసుకురండి –' అంటూ వెళ్ళిపోయాడా డబ్బుకు తలవంచిన కపౌండరు.

భగవంతుడున్నాడు. కోటయ్యా జీవితాన్ని ధన్యం చేసాడు. ఒక కోటయ్యానే కాక– అతని లాంటి వారందరినీ తనవద్దకు తీసుకుపోతే–లాభం లేదేమో–తను ఆడించే నాటకం రసవంతముగా రక్తి కట్టదనేమో–కాని– కోటయ్యా పాత్రకు విముక్తి పలికాడు–

కోటయ్యా మృత శరీరాన్ని–తన భార్య, కొడుకు. భీమయ్య కన్నీటితో స్నానం చేయించారు.

ఒక నులక మంచముపై శవాన్ని వేసి; భీమయ్య, సూరమ్మ చెరోవైపు సాయముతో పైకెత్తి – అక్కడనుంచి కదిలారు.

కోటయ్యా మృత శరీరం వెనుక గుంపులు గుంపులుగా వస్తున్నాయి ఈగలు. దోమలు.

శవం వెనుక నడుస్తూన్న రాజయ్యాకు అంతా వింతగా ఉంది.

కోటయ్యా శవం దాటిపోయింది ధర్మాసుపత్రిని.

లక్షాధికారి మృత శరీరం ఊరంతా తిరిగి శ్మశానవాటికకు చేరుకొనేసరికి చాలా వ్యవధి పట్టింది.

"కోటయ్యా మృత కళేబరం తన [illegible]

వెళ్ళి వచ్చేసరికి -

జమీందార్ గారి మృత శరీరం గంధపు చెక్కలమధ్య కాలిపోయింది.

కోటయ్య మృత శరీరం ఎండుటాకులు ఎండు జనపకట్టెల మధ్య కాలిపోయింది.

* * *

పక్షం రోజులు గడిచాయి -

కొడుకును సముదాయించి - ఒడిలో పడుకొండబెట్టి - కొంత సేపటికి నిద్రదేవత ఒడిలోకి ఒరిగిపోయింది సూరమ్మ.

చీకటిలో తన గూడెంకు వెళ్ళలేక ఆకోవెలలో మెట్లపై వాల్చింది నడుమును ఆమె.

వెన్నెల మసకగా ఉంది. మేఘములు నలుమూలల కమ్ముకున్నాయి.

కొద్ది సేపటికి -

చిన్న, చిన్న చినుకులు పడుతున్నాయి-

సూరమ్మకు మెలుకువ వచ్చింది. కొడుకును లేవనెత్తి ఆ దేవుని కోవెల దావడిపై వేసి వాడి ప్రక్కనే ఒరిగిందామె.

వర్షం పెద్దదైంది -

రాజయ్య చలికి వణికిపోతున్నాడు; సూరమ్మ చుట్టూ కలయచూచి; తన చీర కొంగుతో కొడుకును కప్పి- దగ్గరకు లాగుకొంది.

కోవెల వెనుక మర్రి చెట్టుక్రింద, దీపం బుడ్డి వెలుగులో పేకాట ఆడుకుంటున్న రౌడీలు చెట్టుక్రిందకు లాగేసి; కోవెలముందు దావడిలోకి వచ్చారు.

ఈ వర్షం చల్లదనానికి మత్తుగా నిద్రపట్టేసింది సూరమ్మకు. ఆమె శరీరంపై ఆమెకు స్పృహలేదు.

పెద్దగా మెరుస్తూ సింహాఘర్జన చేస్తున్నది ఆకాశం. ఆ మెరుపులలో బీడీలు కాలుస్తూ, ఈలలు వేస్తూ, పాటలు పాడుతున్న ఆ రౌడీలు సూరమ్మను చూచారు. లాంతరు వత్తిని పెంచారు. ఆమెకు దగ్గరగా నడిచారు.

ఆ లాంతరు వెలుగులో సూరమ్మను చూస్తూ పెదవులు కసిగా కొరుకున్నాడొకడు. జుత్తు పీక్కున్నాడొకడు ఆమె శరీర సౌష్టవం చూస్తూ ఉండిపోయాడొకడు. ఒకడు గట్టిగా బీడీ పొగ పీల్చి ఆమె ముఖం మీద బలముగా వదిలాడు.

"ఎవలమ్మ నువ్వు-నీ కెవరూ లేరా"

ఆమె పూర్తి సమాచారం తెలుసుకోవాలని- ఆప్యాయముగా అడిగాడొకడు.

ఆమె స్థితిని పూర్తిగా తెలుసుకొన్నారు.

---

'జిలుగుపైట బరువాయె'



—ఎస్. టి. వి. శేషు, పెంటపాడు.

వాళ్ళు.

"రెండ్రోజుల నుంచి దెబ్బకి లేక ఆకలితో మల మల మాడిపోతున్నాంరా–పాపం– ఏదిరా మీ దగ్గరెంతుందో ఇలా పడేయండి– కష్టాలలో ఆదుకోడమే మనుషుల లక్షణం–" ఒకడు నాయకుడు ఫోజు పెట్టి అడిగాడు; మిగిలిన వాళ్ళను.

మిగిలిన ముగ్గురు మొలలలోంచి చిల్లర డబ్బులు వాడికిచ్చారు

అంత చిల్లరా లెక్క– పెట్టగా–మొత్తం ఐదు రూపాయలకు పైగానే ఉంది.

"తీసుకోమ్మ–మా లాంటి వాళ్ళం ఇంత కంటే ఎక్కువసాయం చేయలేం– తీసుకోమ్మ. పాపం ఆ సంతోషం నటిస్తు గజ గజ లాడి పోతున్నాడు. ఇది కప్పు–" అంటూ తనపై మీద తువాలు ఇచ్చాడు రౌడీ నాయకుడు.

డబ్బుచూపించి ఆమెను లొంగతీయాలనుకున్నవాళ్ళు– ఆమె వద్దంటున్నా బలవంతముగా తీసుకోమ్మన్నారు మల్లు–డబ్బును. కాదనలేక పోయింది చేయి చాచింది. ఆమె కుడిచేతిలో చిల్లరనుపోస్తూ; తన ఎడమ చేతితో ఆమె రెండో చేయిని అందుకున్నాడు ఆ నాయకుడు. ఆమెను పైకి లేపనెత్తి– దగ్గరగా లాక్కొన్నాడు.

సూరమ్మకు అప్పుడు అర్థమైంది అసలు కథ – పెనుగు లాడింది; తప్పించు కోడానికి సర్వదా ప్రయత్నించింది; బ్రతిమలాడింది. కాని – లాభం లేకపోయింది. వీలు చూచుకొని అతని చేయిని గట్టిగా కొరికింది – బాధగా అరిచి ఆమెను విడిచి పెట్టేసి రౌడీనాయకుడు.

ఆమె తప్పించుకోగానే – ఆ మె పైకి విరుచుకు పడ్డారు మిగిలినవాళ్ళు.

ఆమె భంగ పడిపోయింది

వర్షం బాగా వెలిసి పోయింది–

నీరసముగా లేచి కొడుకుపై పడి భోరు మంది ఆమె.

ఆ నలుగురు ఏదో ఆలోచించు కొన్నారు. ఆమెను బలవంతముగా లాక్కొని వెళ్ళిపోయారు అక్కడనుంచి.

సూరమ్మను ఆ వూరులో పేరు మోసిన గిరిజ అనే వేశ్యకు అమ్మేశారు నాల్గొందలకు. ఆమె మొదట కాదన్నది. ముష్టిద్వారా వలన నేనేమి ఆర్జించ గలనన్నది.

"ఇక్కడ కాకపోతే పై ఊరిలో నీ బ్రాంచిలో చేర్పించు" వాళ్ళ సలహాతో ఆమె ఏకీ భవించింది. బేరమాడ కుండానే సూరమ్మను కొనేసిందామె.

సూరమ్మను ఎలాగో ఒకలాగ తన క్రోవ లోకి తిసుకు రావడానికి చాలా కష్ట పడవలసి వస్తుంది గిరిజకు.

* * *

తన డ్రెస్సింగ్ రూంలో కృత్రిమ అందముతో నాజుగ్గా తళుకు బెళుకు చూపులతో– వయ్యారాన్ని వొలకబోస్తూ అద్దం ముందు నుంచి లేచి–ప్రక్క బెడ్ రూంలో బెడ్ పై కూనిరాగాలు తీస్తూ పడుకొన్న వాడి యదపై వాలింది రాజేశ్వరీ గిరీశం.

అతను మత్తుగా చూచాడు–

ఆమె కైపుగా నవ్వింది–

*

"ఏమే – అంత డబ్బుపోసి నిన్నెందుకే కొన్నాను – మర్యాదగా వెళ్ల .... అతను నీ కోసమే మేడ పైగదిలో వేచున్నాడు – ఊఁ – కదలవేమి –" అంటూ ఆ మెను బాగా ముస్తాబుచేసి బలవంతముగా ముందుకు నెట్టింది గిరిజ.

"మీకు దణ్ణం పెడతన్నా – మీరు నాకు తల్లిలాంటివారు. పాటిదాన్నిలా హీనపర్చడం మీకెలా మనసొప్పుతుందమ్మ –" అమాయకంగా మొర పెట్టుకున్నది సూరమ్మ.

సూరమ్మ జుత్తు పట్టుకొని మేడపైకి ఈడ్చుకు వెళ్ళి గదిలోకి బలముగా నెట్టింది గిరిజ.